ANDHRA JYOTHI 19 OCT 2021

## స్థానిక ఎన్నికలకు నాలుగు నెలల సమయం

● కోర్టును కోరనున్న ప్రభుత్వం!

యానాం, అక్టోబరు 18: పుదుచ్చేరిలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు నాలుగు నెలల సమయం ప్రభుత్వం కోరనున్నట్టు తెలుస్తుంది. ముఖ్యంగా వెనుకబడిన తరగతులు, షెడ్యూల్ తెగల రిజర్వేషన్ల నిర్ణయం తీసుకుని స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు కనీసం నాలుగు నెలల సమయం కోరుతూ ప్రభుత్వం మద్రాస్ హైకోర్టును ఆశ్రయించాలని ప్రభుత్వం భావిస్తుంది. ఈనెల21వ తేదీ నాటికి కౌంటర్ దాఖలు చేయాలని కోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది. కోర్టు అనుమతి పొందిన తరువాత వెనుకబడిన తరగతులు, షెడ్యూల్ తెలగల కోటాపై నిర్ణయం తీసుకునేందుకు ప్రభుత్వం ఒక కమిషన్‌ను నియమించనున్నట్టు తెలిసింది.

SAKSHI 19 OCT 2021

### నాలుగు నెలల సమయం ఇవ్వండి

**యానాం:** యానాం, పుదుచ్చేరి, మాహే, కారైకల్ మున్సిపాలిటీ ఎన్నికల నిర్వహణకు నాలుగు నెలల సమయం కావాలని సోమవారం మద్రాసు హైకోర్టుకు విన్నవించేందుకు పుదుచ్చేరి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ముఖ్యంగా వార్డుల్లో బీసీ, ఎస్టీ రిజర్వేషన్ల కోటా కేటాయించేందుకు వీలుగా కమిషన్ ఏర్పాటు చేస్తున్నట్లు అక్టోబర్ 21న కోర్టులో కౌంటర్ దాఖలు చేయనున్నట్లు ప్రభుత్వాధికారులు తెలిపారు. ఈ కేసు పర్యవేక్షించేందుకు వీలుగా ప్రభుత్వ ప్రతినిధిగా సీనియర్ అడ్వకేట్ విజయనారాయణను నియమిస్తున్నట్లు తెలిపారు.

## 31 వరకు కర్ఫ్యూ పొడిగింపు

**యానాం:** కరోనా నేపథ్యంలో పుదుచ్చేరి వ్యాప్తంగా ఈనెల 31 తేదీ అర్ధరాత్రి వరకు కరోనా లాక్‌డౌన్ అమలవుతుందని సోమవారం డిజాస్టర్ మేనేజ్‌మెంట్ కార్యదర్శి అశోక్‌కుమార్ ప్రకటనలో తెలిపారు. రోజు రాత్రి 11 గంటల నుంచి మరుసటి రోజు ఉదయం 5 గంటల వరకు కర్ఫ్యూ అమలు ఉంటుందని వ్యాపారస్తులకు వందశాతం వ్యాక్సినేషన్ ఉండాలని, అన్ని ప్రార్థనాస్థలాలు రాత్రి 10 గంటల వరకు మాత్రమే తెరవాలని అన్నారు.